ప్రజాశక్తి
గురువారం 25 సెప్టెంబర్ 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

గన్నవరం విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి సిపి రాధాకష్ణన్‌కు స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు దంపతులు

కృష్ణాజిల్లా జెసిగా నవీన్ బాధ్యతలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్‌గా మల్లారపు నవీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన ప్రజా, భూ సమస్యలు, ధాన్యం సేకరణ వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని ప్రభుత్వ (మిగతా 2లో)

నేడు చిత్ర కళా పోటీలు - ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : దసరా...తెలుగు వైతాళికుల స్ఫూర్తి సంబరాల్లో భాగంగా గురువారం వీరనారి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా చిత్ర కళా పోటీలు – ప్రదర్శన నిర్వహించనున్నారు. 'శ్రమ జీవే జగతికి మూలం' అంశంపై జరిగే ఈ పోటీలను పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి అరుణ్ కుమార్ ప్రారంభించనున్నారు. ఆరు నుండి 10వ తరగతి విద్యార్థులు ఒక గ్రూపుగా, ఇంటర్ – డిగ్రీ విద్యార్థులు రెండో గ్రూపుగా పోటీలు జరుగుతాయి. విజయవాడ బాలోత్సవ్ భవన్ రెండో అంతస్తులో ఉదయం 10 నుండి 12 గంటల వరకు పోటీల నిర్వహణ, అనంతరం బహుమతి ప్రదానం ఉంటాయి. ఉత్తమంగా ఉన్న 50 చిత్రాలను ప్రదర్శిస్తారు. ఈ మేరకు జాషువా సాంస్కృతిక వేదిక, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ప్రకటన విడుదల చేశాయి.

కిరాయిలు తగ్గి కిస్తీలు కట్టలేక ఆటో కార్మికుడు ఆత్మహత్య

వార్త మెయిన్‌లో

జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమస్యను పరిష్కరించాలి

అసెంబ్లీలో మరోసారి విజ్ఞప్తి చేసిన ఎంఎల్ఎ యార్లగడ్డ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం నున్నలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మరోసారి అసెంబ్లీ ప్రస్తావించారు. నున్న గ్రామంలో జర్నలిస్టుల ఇళ్ల సమస్య దీర్ఘకాలంగా పెండింగ్లో ఉందని, ఈ సమస్యను గత శాసనసభ సమావేశాల్లోనూ ప్రభుత్వ దష్టికి తీసుకొచ్చారని గుర్తుచేశారు. 2008లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి ప్రభుత్వం కేటాయించిన భూమి ఆక్రమణలకు గురవుతోందని, మూడున్నర ఎకరాల్లో సుమారు 2 ఎకరాల 30 సెంట్ల భూమి మాత్రమే మిగిలి ఉందని బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పేర్కొన్నారు. లబ్ధిదారులైన జర్నలిస్టులకు ఆ స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత శాసనసభ సమావేశాల్లో గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి కూడా ఈ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. నున్నలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

కనక మహాలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారుల విశ్వాసాన్ని చూరగొందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఈ బ్యాంక్ మరిన్ని బ్రాంచిలు ప్రారంభించి నేరుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. సత్యనారాయణపురంలో బుధవారం జరిగిన కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ 35వ నూతన బ్రాంచి ప్రారంభోత్సవానికి ఎంపి శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కెడిసిసిబి చైర్మన్ చైర్మన్ నెట్టెం రఘురామ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపి శివనాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి బ్రాంచ్‌ని ప్రారంభించారు. బ్యాంకులోని క్యాష్ కౌంటర్, లాకర్లను ప్రారంభించి సేవలను పరిశీలించారు. బ్యాంక్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు, సీఈఓ కె.శ్యామ్ కిషోర్, రీజినల్ మేనేజర్ జాస్తి మురళి, బ్రాంచ్ మేనేజర్ ఎం.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎంపి శివనాథ్, ఎంఎల్ఎ బొండా

కృష్ణాజిల్లా జెసిగా నవీన్ బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులందరి సహాయ సహకారాలుతో మంచి సేవలు అందిస్తానని చెప్పారు. నవీన్ స్వస్థలం తిరుపతి. అక్కడే విద్యాభ్యాసం చేశారు. సత్యసాయి జిల్లా పెనుగొండలో సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. శ్రీకాకుళం జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా శిక్షణపొంది అక్కడే జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. సిఆర్‌డిఎలో అదనపు కమిషనర్‌గా పనిచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే బాధ్యతలు చేపట్టిన నూతన జెసిని డిఆర్ఒ కె.చంద్రశేఖరరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డీఎస్ఓ జి.మోహన్ బాబు, బందరు ఆర్‌డిఒ స్వాతి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, కలెక్టరేట్ ఏవో రాధిక ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
F.D.P.No.12/2025 in O.S.No.682/2018

Between:
1) Choday Ratnarani
2) Choday Pramila (Plaintiffs 1 & 2 rep. by GPA holder 3rd Plaintiff i.e., Choday Apparao)
3) Choday Apparao
4) Choday Venkata Ratnam (died)
5) Choday Apparao
Proposed 5th Petitioner is the legal heir of deceased 4th Petitioner...Petitioners/Plaintiffs
and
1) Kota Naga Kumar (died)
2) Kota Karthik
3) Kota Swetha
(Defendants 2 & 3 are legal heirs of deceased 1st defendant as per orders in I.A.No.233/2022, dt. 19-12-2022)
...Respondents/Defendants
To: Respondents/Defendants:
1) Kota Naga Kumar (Late)
2) **Kota Karthik**, S/o. (Late) Naga Kumar, Lecturer, C/o. The Principal, Koneru Lakshmaiah Engineering College, Vijayawada
3) **Kota Swetha**, D/o. (Late) Naga Kumar, Employee, C/o. Kota Karthik, R/o. Flat No.D-3, 3rd Floor, Ratnanjali Towers, Nookalamma Temple Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో F.D.P.No.12/2025లో 2 & 3వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**07-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (III Additional District And Sessions Judge) AT KHAMMAM
MV.OP.No: 568 /2024

Between :-
Challa Siva Narayana
...Claim Petitioner
And
Seelam Raju and Others
....Respondents.
R1 : Sheelam Raju, S/o. Daveedu, Age:52 Years, Occ:Driver of Lorry Bearing No.AP-26TD-2255, R/o.Vuyyuru Village & Mandal, Krishna District, Andhra Pradesh.
// NOTICE //
Please take notice that the above named Claim Petitioner is filed the above MVOP for claiming of compensation on account of injuries sustained by him in a accident against you and the case is posted to 03-10-2025 for you appearance and objection if any. Therefore you are hereby informed to be present on 03-10-2025 at 10.30 A.M. before above said Hon'ble Court in person or through your council failing which the matter will be decided ex-party.
(By order of the Hon'ble Court)
Place :Khammam,
Date :23-09-2025.
SK.JANI MIYA B.A.,LL.B.
ADVOCATE & NOTARY
H. No. 8-4-117, Mominan Baza.
KHAMMAM. Cell: 9440171779.

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
F.D.P.No.12/2025, I.A.No.260/2025 in O.S.No.682/2018

Between:
1) Choday Ratnarani
2) Choday Pramila (Plaintiffs 1 & 2 rep. by GPA holder 3rd Plaintiff i.e., Choday Apparao)
3) Choday Apparao
4) Choday Venkata Ratnam (died)
5) Choday Apparao
Proposed 5th Petitioner is the legal heir of deceased 4th Petitioner...Petitioners/Plaintiffs
and
1) Kota Naga Kumar (died)
2) Kota Karthik
3) Kota Swetha
(Defendants 2 & 3 are legal heirs of deceased 1st defendant as per orders in I.A.No.233/2022, dt. 19-12-2022)
...Respondents/Defendants
To: Respondents/Defendants:
1) Kota Naga Kumar (Late)
2) **Kota Karthik**, S/o. (Late) Naga Kumar, Lecturer, C/o. The Principal, Koneru Lakshmaiah Engineering College, Vijayawada
3) **Kota Swetha**, D/o. (Late) Naga Kumar, Employee, C/o. Kota Karthik, R/o. Flat No. D-3, 3rd Floor, Ratnanjali Towers, Nookalamma Temple Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు దావా గ్రంథంలో I.A.No.260/2025గా గల L.R. Petitionలో2 & 3వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**07-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

మహారాజశ్రీ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, గన్నవరం
ఐ.ఎ. నెం. 179/2024 ఇన్ ఓ.యస్.నెం. 106/2024

బిట్వీన్ :
పూర్ణిమా కిరుపా కరణ్, రిప్ బై జిపిఎ హోల్డర్ శ్రీ గరికపాటి జ్యోతిరావు .... పిటీషనర్
మరియు
తమలం భాను తేజశ్రీ మరి ఇద్దరు .... రెస్పాండెంట్స్
పైన తెలిపిన దావాలోని ఐ.ఎ. నెం. 179/2024లో మొదటి రెస్పాండెంట్ అయిన తమలం భానుతేజశ్రీ, తండ్రి :రాంబాబు, నివాసం : చిన ఆవుటపల్లి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, వారి యొక్క హాజరు నిమిత్తం ది. 09-10-2025నకు వాయిదా వేసివున్నారు.
అందువలన సదరు తమలం భానుతేజశ్రీ గారు సదరు తేదీన సదరు కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై పైన తెలిపిన దావాలోని ఐ.ఎ. నెంబరులో వారు తెలుపుకొనునది ఏమైనా వున్న యెడల తెలుపుకొన గలరు. అలా రాని యెడల వారు తెలుపుకొనునది ఏమి లేదని భావించి వారి పరోక్షంలో పైన తెలిపిన ఐ.ఎ. నెంబరు తీర్మానించబడునని తెలుపటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
జి.టి.వి.వి.సతీష్,
దొంతిరెడ్డి రమాదేవి,
సూర్యారావుపేట, విజయవాడ.-2
సెల్ : 8639114479, 9494477410

వేలం ప్రకటన
మహారాజశ్రీ గన్నవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P No.01/2022 O.S.No.17/2015

బిట్వీన్ :
శనగల శివరామకృష్ణారెడ్డి, వయస్సు 52 సం, S/o కోటిరెడ్డి, నివాసం. తేలప్రోలు గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా .... డిహెచ్‌ఆర్
మరియు
1. వడ్డేశ్వరపు లూథర్ దేవ సహాయం (Died)
2. వడ్డేశ్వరపు అనురాధ, వయస్సు 36 సం.లు W/o (లేటు) లూథర్ దేవసహాయం నివాసం. Near St. Therissa Girls High School, ఏలూరు టౌను మరియు మండలం, పశ్చిమగోదావరి జిల్లా (ప్రస్తుతం ఏలూరు జిల్లా)
3. వడ్డేశ్వరపు ప్రత్యూష, వయస్సు 17 సం.లు D/o (లేటు) లూథర్ దేవసహాయం, నివాసం : Near St. Therissa Girls High School, ఏలూరు టౌను మరియు మండలం, పశ్చిమగోదావరి జిల్లా (ప్రస్తుతం ఏలూరు జిల్లా)
4. వడ్డేశ్వరపు సుభాషిణి, వయస్సు 60 సం.లు W/o (లేటు) దేవ కృపవరం, నివాసం. డోరు నెం. 9-229, రామా నగర్, గన్నవరం గ్రామము మరియు మండలం, కృష్ణాజిల్లా .... జె.డి.ఆర్స్
ఈ నెంబరు ఇ.పి నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం D.H.R కు J.D.Rs యొక్క స్థిరాస్తి ద్వారా డిక్రీ బాకీ వసూలు కొరకు ఇ.పి. దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు J.D.Rs యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల J.D.Rs యొక్క ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు కోర్టువారి ఆదేశము ప్రకారము ది. 10.10.2025 వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు సదరు గౌరవ కోర్టు హాలు నందు వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొని పాట పాడుకొన గలరని యావన్మందికి తెలియజేయటమైనది.
షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ (తూర్పు) జిల్లా రిజిష్టారు, గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గన్నవరం గ్రామ ఆర్.యస్.నెం.424/5, వార్డు నెం. 9 దాఖలా 190 చ.గ.లలో దక్షిణం వైపున 95 చ.గ.లు లేక 79.429 చ.మీ.లు స్థలమున్నూ, సదరు స్థలములో ఉన్న 9-229 డోరు నెంబరు గల ఆర్.సి.సి.డాబా ఇంటిలో దక్షిణం భాగమున్నూ, సదరు ఇంటికి సంబంధించిన హద్దులు.
తూర్పు: ఇందుపల్లి అబ్రహాం గారి స్థలం అ.16.6 అం.
దక్షిణం :నర్రా లక్ష్మీ నరసమ్మ @ లక్ష్మీశ్వరమ్మ వగైరాల స్థలం అ. 52.0 అం.
పడమర : గడ్డం రాజారావుగారి స్థలం అ.16.6 అం.
ఉత్తరం: వడ్డేశ్వరపు ఎలీషా @ ఎలీషా దేవసహాయం గారి ఆస్తి మరియు ఈ నడక దారి అ. 52.0 అం.
DHR Value : Rs.3,50,000/-
Ameena Value : Rs.20,00,000/-
Market Value : Rs. 15,00,000/-
నోట్: మిగతా వివరముల కొరకు అమీన గారిని సంప్రదించగలరు.
వేలం తేది. 10.10.2025
తదుపరి వాయిదా ది.24.10.2025)
బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్
అడ్వకేట్, డిహెచ్ఆర్

మహారాజశ్రీ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, గన్నవరం
ఓ.యస్.నెం. 106/2024

బిట్వీన్ :
పూర్ణిమా కిరుపా కరణ్, రిప్ బై జిపిఎ హోల్డర్ శ్రీ గరికపాటి జ్యోతిరావు ....వాది
మరియు
తమలం భాను తేజశ్రీ మరి ఇద్దరు .... ప్రతివాదులు
పైన తెలిపిన దావాలో 1వ ప్రతివాది అయిన తమలం భానుతేజశ్రీ, తండ్రి :రాంబాబు, నివాసం : చిన ఆవుటపల్లి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, వారి యొక్క హాజరు నిమిత్తం ది. 09-10-2025నకు వాయిదా వేసివున్నారు.
అందువలన సదరు తమలం భానుతేజశ్రీ గారు సదరు తేదీన సదరు కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై పైన తెలిపిన దావాలో వారు తెలుపుకొనునది ఏమైనా వున్న యెడల తెలుపుకొన గలరు. అలా రాని యెడల వారు తెలుపుకొనునది ఏమి లేదని భావించి వారి పరోక్షంలో పై దావా తీర్మానించబడునని తెలుపటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
జి.టి.వి.వి.సతీష్,
దొంతిరెడ్డి రమాదేవి,
సూర్యారావుపేట, విజయవాడ.-2
సెల్ : 8639114479, 9494477410

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టులో విజయవాడ
ఇ.ఎ. నెం. 2/2025 ఇన్ ఇ.పి. నెం. 116/2006
ఇన్ ఓ.యస్.నెం. 15/2004

కారెంపూడి (యం) హారిక .... క్లెయిమ్ పిటిషనర్
మరియు
మార్గదర్శి చిట్‌ఫండ్ లిమిటెడ్, లబ్బీపేట, విజయవాడ మరియు 6 గురు .... రెస్పాండెంట్స్
పైన తెలిపిన పిటీషన్‌లో రెండవ రెస్పాండెంట్ అయిన మహాదాసు శ్రీనివాసరావు, తండ్రి : రామారావు, మెస్సర్స్ రామసాయి పెయింట్స్ ఇండస్ట్రీస్, డోర్ నెం. 3-1-243, కబేళారోడ్డు, ఆర్.ఆర్.నగర్, వి.డి.పురం, విజయవాడ వారి యొక్క హాజరు నిమిత్తం కోర్టువారు కేసును ది. 10-10-2025వ తేదీన వాయిదా వేసివున్నారు.
కావున సదరు మహాదాసు శ్రీనివాసరావుగారు, పైన తెలిపిన కేసులు సదరు కోర్టుకు, సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై వారు తెలుపుకొనునది ఏమైనా వున్న యెడల తెలుపు కోగలరు. అలా తెలుపుకోని యెడల సదరు కేసులో వారికి తెలుపుకొనునది ఏమియు లేదని భావించి కోర్టువారి వాది యొక్క పరోక్షంలో తీర్పును ఇవ్వగలరని తెలుపటమైనది.
ఇట్లు
ఆలూరి సుధాకరరావు, అడ్వకేట్,
మారుతీనగర్, విజయవాడ.
సెల్ : 9392133535

IN THE COURT OF THE 1ST ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
O.S. NO. 544/2023

Between :
M/s Bank of Maharastra, Rep by its Senior Manager, Suryaraopet Branch ... Plaintiff
AND
1. M/s Sri Good Health Enterprises repby its Managing Partner P. Nagalakshmi
2. Parasa Sivaji .....Defendants
Substitute Service Summons
D1) M/s Sri Good Health Enterprises, Rep by its Managing Partner, P. Nagalakshmi, R/o D.No. 29-26-36, Near Kothavanthena, Vemuri Vari Street, Surya Rao pet, Vijayawada.
D2) Parasa Sivaji, R/o D.No. 29-25-36, Near Kothavanthena, Vemuri Vari Street, Surya Rao pet, Vijayawada.
పై నెంబరు దావాలో ఒకటి మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు పై దావా సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు దావా సంగతులు తెలియజేయ వలసినదిగా పై కోర్టువారు ఆదేశించి వున్నారు. కావున ది. 10-10-2025 వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరాలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 10-10-2025
విజయవాడ.
ది.22-9-2025
L.V.V.N. Bhanu Priya
S.V. Subba Rao,
Advocates,
Moghalrajpuram, Vijayawada.
Cell : 94414 63180.

IN THE COURT OF THE HON'BLE IInd. ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
I.A.No. 1312/2023 in A.S.No. /2023.

Between:
Ponugumati Koteswara Rao
....Petitioner/Appelent
And
Ponugumati David and others
....Respondents/Respondents
To (R 8) : Kuchimanchi Subrahmanyam, S/o.Subba Rao, R/o. D. No. 59A-18-15, Plot No. 65, 3rd lane, Teachers Colony, Near Funtime Club, Patamata, Vijayawada N.T.R.District.
పై నెంబరు దావా నందు శ్రీ కోర్టువారు తమకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినా, తమరు తీసుకోనందున, శ్రీ కోర్టువారు ది.09-09-2025వ తేదీన తమకు పత్రికా ముఖముగా నోటీసులు జారీ చేయుటకు ఆర్డరు జారీచేసియున్నారు. కావున తమరు ది. 17-10-2025 తేదీ ఉదయం గం.10.30ని?లకు మీరు గాని లేక మీ తరపున న్యాయవాది గారు గాని హాజరు అయ్యి తమ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యడల శ్రీ కోర్టువారు పై ఉదహరించిన పిటీషన్ తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
వాది తరపు అడ్వకేట్
వాయిదా తేది: 17-10-2025.
ఇట్లు,
కె.వి.సాంబశివరావు,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
కంకిపాడు, కృష్ణాజిల్లా.
సెల్ నెం. 946211686

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) :: VIJAYAWADA
E.P.No: 81/2023 IN O.S.No: 182/2011

Between:
Allu Siva Naga Prasad ....Decree Holder
And
Vallabhaneni Ashok Kumar
..... Judgment Debtor
NOTICE
(under Order 21 Rule 54 of Civil Procedure code)
To
Vallabhaneni Ashok Kumar
S/o.Seetaramaiah, D.No: 74-23-63
Venkatapaiah Street, Ashok Nagar, Vijayawada
Please take notice under Order 21 Rule 54 of Civil Procedure code that the above Execution Proceedings was filed against you, the same stands posted to 07-10-2025 for attachment of the Petition Schedule Property on that day at 10-30 a.m., either to person or through an advocate failing which the matter will be heard and determined in your absence.
(By order of this Hon'ble Court)
Vijayawada
Dt. 22-10-2025
Advocate for Decreeholder
Akula Lakshmi Bhavani
Advocates,
Vijayawada. Cell No. 944 013 8181

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) :: VIJAYAWADA
E.P.No: 74/2023 IN O.S.No: 217/2021

Between:
Vishnubhatla Chidrupa Lakshmi
...Decree Holder
And
Sanagala Balaji Rao ... Judgment Debtor
NOTICE
(Under Order 21 Rule 66 of Civil Procedure code)
To
Sanagala Balaji Rao, S/o. Late Subba Rao, D.No: 21-10-61, 1st Lane STPM, SRWA-152, Railway Colony Srinagar, Vijayawada - 520 011
Please take notice under Order 21 Rule 66 of Civil Procedure code that the above Execution Proceedings was filed against you, the same stands posted to 07-10-2025 for proclamation of sale on that day at 10-30 a.m., either to person or through an advocate failing which the matter will be heard and determined in your absence.
(By order of this Hon'ble Court)
Vijayawada
Dt. 22-10-2025
Advocate for Decreeholder
P.L.PRABHAKAR, M.A., L.L.B.,
AKULA SANDHYA, Advocates,
Vijayawada. Cell No. 944 013 8181

కోర్టులకు సొంత భవనాలు నిర్మించాలి

ప్రజాశక్తి-గన్నవరం: కోర్టులకు సొంత భవనాలు నిర్మించాలని, న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐలూ పిలుపుమేరకు బుధవారం గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గన్నవరంలో పాత కోర్టు భవనాన్ని తొలగించి కొత్త కోర్టు భవనాలను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎస్‌వి సాంబశివరావు, టి.వెంకయ్య, సతీ సక్కుబాయి, తిరివీది వెంకయ్య, భాస్కర్, కృష్ణకిషోర్, తాతారావు, వాసుదేవరావు, విశ్వనాధ్, వాసవి పాల్గొన్నారు.

27న గన్నవరంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 27వ తేదీ శనివారం గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాలకు 9494005725, 8885159008 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సిఎంకు అభినందనలు

ప్రజాశక్తి-గన్నవరం: అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ కోసం బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా చట్టం చేయించినందుకు సిఎం చంద్రబాబు నాయుడుకు ఎంఆర్‌పిఎస్ గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి ఏసుబాబు అభినందనలు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ ద్వారా ప్రతీ ఎస్సీ కులానికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరుగుతుందన్నారు.

రాముడుపాలెం వద్ద వరద ఉధృతి

ప్రజాశక్తి-చల్లపల్లి: ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణానదికి వరద ఉధృతి క్రమేపి పెరుగుతుండటంతో మండల పరిధిలోని రాముడుపాలెం పుష్కర ఘాట్ వద్ద నీటి ప్రవాహం పెరిగింది. మెట్లు నీట మునిగి నడకుదురు నిమ్మగడ్డ వెలివోలు తదితర గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లోకి వరద నీరు చేరుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నది పక్కనే ఉన్న ఇసుకబట్టీలు ముంపునకు గురయ్యాయి.

ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం: స్థానిక కన్యక పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు శ్రీకాకుళపు సాయి ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం అన్నపూర్ణాదేవిగా అమ్మవారు దర్శనం ఇచ్చారు. మడుపల్లి బాలయోగ్య, కూర్మాల కుమార్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పాత గన్నవరం లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.



కొయ్యగూరపాడు-పుట్టగుంట రోడ్డు అధ్వానం

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండల కేంద్రం నుండి వయా కొయ్యగూరపాడు నుంచి పుట్టగుంట వరకు 12 కిలోమీటర్ల ఆర్అండ్‌బి రహదారి దశాబ్ద కాలంగా పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఈ రహదారిలో గుంతలు లేని ప్రాంతమే లేదు. ఈ కారణంగా ప్రయాణికులు పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయి. గన్నవరం, గుడివాడ

నియోజకవర్గాల్లోని ఉంగుటూరు, నందివాడ మండలాలకు చెందిన 15 గ్రామాల ప్రజలకు ఈ రోడ్డే దిక్కు. వందలాది ఎకరాల చేపల చెరువులకు మేత దిగుమతికి, చేపల ఎగుమతికి, గుడివాడ, ఏలూరుల్లోని విద్యాసంస్థలకు పోవాలన్నా ఈ రోడ్డు కీలకం. ఈ మార్గంలో బస్సులు ఎప్పుడూ రద్దీగా తిరుగుతుంటాయి. అయినా ఈ రోడ్డును అభివృద్ధి చేయడంలేదు. ఇప్పటికైనా ప్రాధాన్యతను గుర్తించి కొయ్యగూరపాడు-పుట్టగుంట రోడ్డుకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని 15 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో 56వ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సేవా కార్యక్రమాల ఆవశ్యకతను, సమాజానికి స్వచ్ఛంద సేవకుల అవసరాన్ని తెలిపే సందేశాత్మక లఘు నాటికలను ప్రదర్శించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.నవీన్‌కుమార్ వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా సామాజిక స్పృహతో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు తాము చేసిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను, రక్త దానం చేసినందుకు రోటరీ క్లబ్ ధ్రువీకరణ పత్రాలను కళాశాల పరిపాలనా అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, డైరెక్టర్ డాక్టర్ పి సిద్దయ్య, డాక్టర్ శాస్త్రి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

కొండలమ్మ దేవస్థానంలో ఉత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వేమవరంలోని కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం కాశీ అన్నపూర్ణా దేవి అలంకరణలో యాత్రికులకు దర్శనమిచ్చారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణుమోహన్‌రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీ విష్ణేశ్వర ఆర్కెస్ట్రా, శ్రీ రామాంజనేయ భక్త భజన బృందం, కవిపురం భజన కార్యక్రమాలు, న్యూవెల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, గుడివాడ ఆంధ్ర కళాకారుల బృందంచే భక్తి సంగీత విభావరి, శ్రీ శ్రీనివాస నాట్యమండలి శివలీలలు (మోహిని విజయం) కార్యక్రమాలు అలరించాయి.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పామర్రు: ఆన్లైన్‌లో జరిగే ఆర్థిక నేరాల పట్ల అందరూ అప్రమత్తత కలిగి ఉండాలని పామర్రు సిఐ సుభాకర్ అన్నారు. జన సురక్ష క్యాంపెయిన్‌లో భాగంగా స్థానిక ఇండియన్ బ్యాంకు సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్ మెషిన్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం ద్వారా స్థానిక టికెఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు-మోసాలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు పాస్‌వర్డ్, ఓటిపి, పిన్ వంటి వాటిని తరచూ మార్చుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్ కె.సురేంద్రనాద్, ఎన్.చింతారావు తదితరులు పాల్గొన్నారు.

పని గంటల పెంపుపై పోరాటం

ప్రజాశక్తి-ఉంగుటూరు: ప్రభుత్వం కార్మిక సంఘాలతో ఏ విధమైన చర్చలు జరుపకుండా కార్మిక హక్కుల కాలరాస్తూ 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 13 గంటల పని విధానం తేవడం దారుణమని సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్లం వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పెద్ద అవుటపల్లి క్లస్టర్‌లో పరిశ్రమల వద్ద కార్మికులతో సిఐటియు నాయకులు చర్చించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కంపెనీల యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ కార్పొరేట్ శక్తులకు అండగా చట్టాలనే మార్పు చేస్తున్నారని చెప్పారు. దీని వ్యతిరేకంగా కార్మికులంతా పోరాటాల్లోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బేత శ్రీనివాసరావు, క్లస్టర్ కార్యదర్శి కె.రామరాజు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-పమిడిముక్కల: మచిలీపట్నం నుండి విజయవాడకు బుల్లెట్‌పై వెళ్తుండగా ప్రమాదం జరగడంతో మచిలీపట్నంకు చెందిన వీరంకి నాగలక్ష్మి (42) అక్కడికక్కడే మృతిచెందింది. చిలకలపూడి నుండి వీరంకి నాగమల్లేశ్వరరావు, వీరంకి నాగలక్ష్మి బైబిలర్‌పై విజయవాడ వెళ్తున్నారు. చోరగుడి గ్రామానికి చెందిన కడవ వీర రాఘవయ్య టీవీఎస్‌పై వస్తు తాడంకి క్రాస్ వద్ద ఢీకొట్టడంతో నాగలక్ష్మి మరణించింది. ఎస్సై శీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ఆక్రమించి షాపుల నిర్మాణం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలో రోడ్డు ఆక్రమించి భారీ ఎత్తున షాపులు పెట్టేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం గేటు పక్కన పెట్టిన చెట్టును నరికేసి భారీ ఐరన్ షాపు పెట్టేసాడు ఓ వ్యక్తి. రాత్రికి రాత్రి ఇదంతా జరిగిపోయింది. ఉదయం వాకింగ్‌కు వచ్చిన వాకర్లు భారీ ఐరన్ షాప్ చూసి ఆశ్చర్యపోయారు. ఇదేంటి రాత్రికి రాత్రే రోడ్డు పక్కన బైకులు పెట్టుకునే వీల్లేకుండా షాప్ పెట్టేశారని అనుకున్నారు వాకర్లు. ఐరన్ షాప్ పెట్టిన వ్యక్తి లక్షల రూపాయలతో భారీ బడ్డీ తయారు చేయించి రాత్రి వేళలో ఇక్కడ దంప్ చేశాడు. జ్యూస్ పాయింట్‌గా బోర్డు పెట్టాడు. విద్యుత్ శాఖ సిబ్బంది ఒక్క రోజులో విద్యుత్ ఇచ్చేశారు. దీనిపై పంచాయతీ ఈవో చెన్నకేశవరావు స్పందిస్తూ

ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డును ఆక్రమించి పెట్టిన బడ్డీలను తొలగిస్తామని, ఆ పక్కనే ఇంకో బడ్డీ కూడా వెలిసిందని, పిల్లలకు సిగరెట్లు అమ్ముతున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని వాటిని తొలగిస్తామని చెప్పారు.

పాముకాటుతో యువకుడు మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండల కేంద్రంలోని నాయుడుపేటకు చెందిన యువకులు దసరా మహోత్సవాల సందర్భంగా దుర్గాదేవి ప్రతిమను ఈ నెల 20వ తేదీ ఊరేగింపుగా తీసుకువస్తున్న సందర్భంగా గొల్లి హర్షవర్ధన్ (18)ను పాము కాటేయడంతో ఆర్ఎంపి వద్ద వైద్యం తీసుకున్నాడు. ఆ తరువాత మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వైద్యం పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు.

స్నానానికి వెళ్లి బాలుడు మృతి

ప్రజాశక్తి-గూడూరు: కాలువలో స్నానానికి వెళ్లి ఓ బాలుడు మృతిచెందిన సంఘటన గూడూరులో చోటుచేసుకుంది. గూడూరు ఎస్ఐ సామేలు తెలిపిన సమాచారం ప్రకారం... గూడూరు నగరం పేటకు చెందిన వెలుపూడి విజయ్‌కుమార్ కుమారుడు జీవన్ కుమార్ ఏడో తరగతి చదువుతున్నాడు. మంగళవారం స్నేహితులతో కలిసి స్నానానికి వెళ్లగా కాలువ ఉధృతికి కొట్టుకుపోయాడు. జీవన్‌కుమార్ మృతదేహాన్ని రామరాజుపాలెం అడ్డరోడ్డు జొన్నలరేవు కాల్వ వంతెన వద్ద బుధవారం కనుగొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఆటో కార్మికులను ఆదుకోవాలని, సంవత్సరానికి రూ.25 వేలు వాహనమిత్ర ద్వారా ఇవ్వాలని అవనిగడ్డ ఎంఎల్‌ఎ పిఎ వెంకటరమణకు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు పెట్రోలు డీజిల్ గ్యాస్‌పై పెంచిన వ్యాట్ తగ్గించాలని, జీవో నెంబర్ 21ను రద్దు చేయాలని, అన్ని రకాల పెనాల్టీలు తగ్గించాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని, వాహన కొనుగోలుకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రాన్స్‌పోర్ట్ రాష్ట్ర కమిటీ సభ్యులు ధోని వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ కరిముల్లా, జిల్లా కమిటీ సభ్యులు చిరువెల్ల రాజశేఖర్, పరమేశ్వరరావు, సనక సుబ్బారావు, గొర్రెపర్తి రాజేష్, ప్రసాద్, వెంకటరమణ పాల్గొన్నారు.

మండల పరిషత్ నాలుగేళ్ల ఉత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ మండల పరిషత్ పాలకవర్గం నాలుగేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఎంపిపి తుంగల సుమతి దేవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తొలుత మండల పరిషత్ ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు ఎంపిపిలుగా పనిచేసిన వారి చిత్రపటాలను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపిని అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపిడివో ఎం మరియాదేవి, తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, మండల పరిషత్ ఏవో రజిని, వైసిపి నాయకులు గాజుల జయ గోపాల్, తుంగల అంకారావు పాల్గొన్నారు.

14.950 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-ఉయ్యూరు: తాడిగడప మున్సిపాలిటీ పరిధి కానూరులో రెండస్తుల భవనంలో దాచి ఉంచిన 14 కిలోల 950 గ్రాముల గంజాయిని బుధవారం స్వాధీనం చేసుకుని దీనికి సంబంధించి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఉయ్యూరు సర్కిల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శేషగిరిరావు తెలిపారు. కానూరులో ఒభవనంపైన పెంట్ హౌస్లో గంజాయి దాచి ఉంచినట్లు సమాచారం మేర సిబ్బందితో దాడిచేసి పానెం రామమోహన్‌రావు, యలమంచిలి మురళీకృష్ణ ప్రసాద్ ను అరెస్టుచేసి వారివద్ద నుండి గంజాయి స్వాధీనపరచుకుని కేసునమోదుచేసి ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జికోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. దాడుల్లో నందికేశ్వరరావు, వేణుగోపాలరావు, కె. శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా
గురువారం
25 సెప్టెంబర్ 2025



అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ, అర్బన్

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిన క్రమంలో సూదుర ప్రాంతాల నుంచి మహిళా యాత్రికులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నారు. వేకువజామున నాలుగు గంటల నుంచి సర్వదర్శనం క్యూలైన్లతో పాటు రూ.100, రూ.300 టికెట్ల క్యూలైన్లలో యాత్రికుల రద్దీ కొనసాగింది. ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు, మంత్రి కొలుసు పార్థసారథి, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్, పరాస ఎమ్మెల్యే గౌత శిరీష, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలలో సామాన్య యాత్రికులకు అధిక ప్రాధాన్యతనిస్తూ అధికార యంత్రాంగం నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ సా, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తూ దిగువ స్థాయి అధికారులను నిరంతరం అప్రమత్తం చేస్తున్నారు. అంతేకాకుండా సామాన్య యాత్రికుల మాదిరిగా క్యూలైన్లలో నడుస్తూ ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లను యాత్రికులను అడిగి తెలుసుకుంటున్నారు. దసరా ఉత్సవాలలో మూడో రోజున దేవస్థానానికి రూ.31.08 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు. అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్న దుర్గా అమ్మవారికి శ్రీకాళహస్తి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను, సారెను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ కుమార్‌రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థాన ఈవో టి.బాపిరెడ్డి సమర్పించారు.

దుర్గమ్మ సేవలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

దసరా శరన్నవరాత్రులలో మూడో రోజు బుధవారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు మంత్రి కొలుసు పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర, దుర్గగుడి ఈవో శీనానాయక్ స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి క్యూలైన్లలోని భక్తులకు అభివాదం చేస్తూ మహా మండపానికి చేరుకున్నారు. అక్కడ ఉపరాష్ట్రపతి దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శనానంతరం ఉపరాష్ట్రపతికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. తొలుత ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఉపరాష్ట్రపతి దంపతులు సీపీ రాధాకష్ణన్, ఆర్ సుమతి చేరుకున్నారు. విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సతీమణి నారా భువనేశ్వరి, మంత్రులు నారా లోకేష్, వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, రాజ్యసభ సభ్యులు సాన సతీష్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, పెనమలూరు, గుడివాడ, పామర్రు, పెడన, కైకలూరు ఎంఎల్ఎలు బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, కష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఉపరాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికారు. విమానాశ్రయంలో పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రత్యేక వాహనంలో రోడ్డు మార్గాన్న విజయవాడ చేరుకున్నారు. తిరిగి సాయంత్రం 6.50 గంటలకు విమానాశ్రయం నుంచి తిరుపతికి తిరుగు ప్రయాణమయ్యారు.

అన్నప్రసాదం నాణ్యతలో రాజీ పడొద్దు : జెసి

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివస్తున్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి అమ్మ దర్శనం ఆధ్యాత్మిక వాతావరణంలో సంతృప్తికరంగా జరిగేలా చేసిన ఏర్పాట్లు విజయమంతమవుతున్నాయి. అన్నప్రసాదాన్ని అందించడంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నప్రసాదం తయారీ, అందజేయడంపై తనిఖీలు నిర్వహించారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా అధికారులకు ఆదేశాలిస్తున్నారు.

అందుబాటులో వాటర్ పాయింట్లు : కమిషనర్

యాత్రికులు దర్శనానికి వెళ్లేదారిలో వాటర్ పాయింట్లు అతి చేరువలో ఉండేటట్టు చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. భవాని ఘాట్, పున్నమిఘాట్, కృష్ణవేణి ఘాట్, రథం సెంటర్, కేటీ రోడ్, మిల్క్ ప్రాజెక్ట్, సివిఆర్ ఫ్లై ఓవర్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ యాత్రికులకు తాగునీటి సరఫరా అందించడంలో వాటర్ పాయింట్లు చేరువలో ఉండాలన్నారు. ప్రస్తుతం దసరా ఉత్సవాలకు 39 వాటర్ పాయింట్లు పెట్టినప్పటికీ యాత్రికుల అవసరాల నిమిత్తం అదనంగా రెండు పాయింట్లు ఏర్పాటు చేసామని చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

యాత్రికుల సేవలో పోలీస్

అమ్మవారి దర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో డ్రోన్ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తగు ఆదేశాలను జారీ చేశారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ పున్నమిఘాట్‌లో జరిగే విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తప్పిపోయిన బాలుడు గుర్తింపు

అజిత్ సింగ్‌నగర్ ఏరియాకు చెందిన ఒక బాలుడు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శనానికి వచ్చిన సమయంలో క్యూలైన్లలో వారికి చైల్డ్ మానిటరింగ్ టాగ్‌లను వేయడం జరిగింది. క్యూలైన్‌లో వస్తున్న క్రమంలో పిల్లవాడు తప్పిపోయి తిరుగుతున్న క్రమంలో అక్కడ బందోబస్త్ విధులలో ఉన్న సిబ్బంది గుర్తించి కమాండ్ కంట్రోల్‌కు తీసుకురావడం జరిగింది. అక్కడ

బాబు చేతికి ఉన్న టాగ్‌ను స్కాన్ చేసి బాబు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి క్షేమంగా బాబును అప్పగించడం జరిగింది. తప్పిపోయిన బాబుని అతి తక్కువ సమయంలో క్షేమంగా అప్పగించిన జిల్లా యంత్రాంగానికి బాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వివిపి దర్శన వేళల్లో మార్పులు

వివిఐపీలు, వీఐపీలు వారికి కేటాయించిన సమయాల్లోనే అమ్మవారిని దర్శించుకోవాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమాలపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి రోజు ఉదయం 7 నుండి 9 వరకు, సాయంత్రం 3 నుండి 5 వరకు ప్రోటోకాల్ దర్శనం ఉండగా, గురువారం నుండి ఉదయం 5 నుండి 6 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు, సాయంత్రం 8 గంటల నుండి 9 గంటల వరకు ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వ్యవస్థలకు చెందిన వారికి దర్శనం ఉంటుందని పేర్కొన్నారు. సామాన్య యాత్రికులకు అసౌకర్యం కలగకుండా వీఐపీలు సహకరించాలని కోరారు.

'పున్నమి'లో కట్టిపడేసిన ప్రదర్శనలు

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ, అర్బన్

విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా పున్నమి ఘాట్ సంగీతం, నృత్యం, శాస్త్రీయ ప్రదర్శనలతో కళాకారుల ప్రతిభకు వేదికైంది. ఉత్సవాన్ని తిలకించిన ప్రజలకు మధురానుభూతిని కలిగించింది. ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ విజయవాడ ఉత్సవ్‌ను తిలకించారు. ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ గీతా మాధురి తన లైవ్ ప్రదర్శనతో వేదికను కట్టిపడేశారు. మెలోడీ నుండి మాస్ బీట్‌ల వరకు పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ప్రసిద్ధ కళాకారిణి శ్రీలేఖ ఆమె బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో భారతీయ సంప్రదాయ సౌందర్యాన్ని ప్రతిబింబించారు. లయ, తాళం, నృత్యరసాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. మహాభారత రూపకల్పన కళాకారిణి దీప్తి ఆమె బృందం మహాభారతంలోని కీలక ఘట్టాలను అద్భుతంగా ప్రదర్శించారు. శిల్పసుందరమైన హావభావాలు, అభినయంతో పాండవ, కౌరవ కథలు వేదికపై ప్రత్యక్షమయ్యాయి. గీత భక్తి ప్రదర్శనలో ఆధ్యాత్మికత, భక్తిరసాన్ని ఒలకబోసి, ప్రేక్షకులను ఆత్మీయ లోకంలోకి తీసుకెళ్లారు. వైలిన్ మాధుర్యం సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసిన మరో ప్రదర్శన కామాక్షి ఆమె బృందం వైలిన్ వాయిద్య కచేరీ, స్వరసమూహాలు పున్నమి ఘాట్ తీరాన్ని ఒక సంగీత నిలయంగా మార్చేశాయి. సంగీతం, నృత్యం, శాస్త్రం, ఆధ్యాత్మికత సమ్మిళితమై విజయవాడ ఉత్సవ్ బుధవారం రాత్రి అద్భుతంగా సాగింది. ప్రతి ప్రదర్శనను ఆసక్తిగా తిలకించిన ప్రజలు చప్పట్లతో కేరింతలు కొట్టారు.

కలెక్టర్, సిపి పర్యవేక్షణ

జెసి పరిశీలన

అన్నదానం

విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న గవర్నర్, సిఎం

మునేటికి మళ్లీ వరద

ప్రజాశక్తి-వత్సవాయి : ఎగువ ప్రాంతాలైన తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ ఖమ్మం జిల్లాలో అధిక వర్షాలు పడటంతో మునేటికి వరద నీరు పోటెత్తింది. బుధవారం సాయంత్రానికి 8 అడుగులు నీరు చేరింది. 9.122 క్యూసెక్కుల వరద నీరు వచ్చినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు ఆర్ రామ నరసింహారావు తెలిపారు. మునేటికి వరద వస్తుండడంతో మునేటి కాలువ గేట్లు ఎత్తి నీటిని దిగుకు వదులుతున్నారు. పోలంపల్లి వద్ద షేక్ డ్యాం నుండి వరద లింగాల బ్రిడ్జికి ప్రవహిస్తూ పెనుగంచిప్రోలు మీదుగా కేసరకు ప్రవహిస్తున్నాయి.

వన్యప్రాణుల వేటపై విచారణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వేటగాళ్ల భారి నుంచి వన్యప్రాణులను రక్షించాలంటూ మీడియాలో వచ్చిన కథనాలపై జిల్లా అటవీ అధికారి సతీష్ విచారణ చేపట్టారు. మూలపాడు బటర్ ఫ్లై పార్క్ వద్ద ఆయన బుధవారం విచారించారు. వన్యప్రాణుల వేట జరుగుతోందని సమాచారం తెలిసిన పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. గతంలో పార్కు వద్ద పని చేసిన ఉద్యోగిపై అనుమానం ఉండటంతో విచారిస్తున్నట్లు చెప్పారు. వేట జరిగినట్లు ప్రచారం పూర్తిగా నిరాధారమన్నారు. వేట జరిగినట్లు సమాచారం ఉంటే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విచారణలో అటవీ శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, శివ, ప్రతాప్ ఉన్నారు.

జాకీర్ హుస్సేన్ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి, జాఫర్ సాధిక్ తెలిపారు. ఈ మేళాలో సుజలాన్ ఎనర్జీ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్, ఎస్‌వి గ్లోబల్ సొల్యూషన్స్ మొదలగు 12 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. విద్యార్హతలు, ఉద్యోగ స్థాయిని బట్టి జీతం రూ.పది వేల నుండి రూ.40 వేల వరకు ఉంటాయన్నారు. ఇంటర్వ్యూలో పాల్గొనే అభ్యర్థులు శుక్రవారం ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తమతోపాటు రెస్యూమ్, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, పాస్‌పోర్ట్ ఫోటోలు, బైక్ ఆర్సి, డ్రైవింగ్ లైసెన్సు తెచ్చుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ 8247766718, 6301990597 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి-మైలవరం : గత వారం రోజులుగా స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న జావా ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ వర్క్ షాప్ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ జావా ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ రంగంలో విద్యార్థులు నైపుణ్యత పెంచుకోవాలని అన్నారు. వర్క్‌షాప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శివకృష్ణ కార్తీక్, పి జగదీశ్వరరావు, ఎస్.కె రెజీనా బేగం, సిహెచ్ జాన్‌వెస్లీ, ఎల్ నరేంద్ర కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

ముచ్చింతలలో పోషకాహార మాసోత్సవం

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతల గ్రామంలో బుధవారం పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలు పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచుతుందని, తల్లిపాలు తాగిన బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి

ప్రజాశక్తి - తిరువూరు : మెడికల్ కళాశాలను ప్రయివేటీకరణ చేయవద్దని, ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలను ప్రయివేటీకరణ (పిపిపి) చేయటాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ అధ్యక్ష బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం, సిపిఐ ఏరియా కార్యదర్శి ఎస్.కె.నాగుల మీరా, పట్టణ కార్యదర్శి ఎం.ఉదయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, నాయకులు బొడ్డు ప్రకాశరావు, లక్ష్మీదాస్, వైసిపి నాయకులు వర్ణా శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వర రావు, జెవివి మండల అధ్యక్షులు పసుపులేటి శీనయ్య తదితరులు ప్రభుత్వ వైద్య కళాశాలపై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఎండగట్టారు. ఈ నెల 26న ఫ్యాక్టరీ సెంటర్ నుండి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

కొండపల్లిలో శరన్నవరాత్రి వేడుకలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన శ్రీ అమ్మ దుర్గా సాధిని మాత శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు బుధవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు చెరుకుమల్లి సురేష్, జోగి శ్రీనివాసరావు, బాలబోలు ఆంజనేయులు, దూపగుంట్ల సీతయ్య, వి సుభాష్ చంద్రబోస్, మాడుగుల చంద్రశేఖర్, కంటి రామ్ తెలియజేశారు. అక్టోబర్ 3న అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4న దుర్గమ్మ ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు.

హైదరాబాద్‌కు ఆర్‌టిసి బస్సు సర్వీస్ ప్రారంభం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండల కేంద్రం నుంచి విస్సన్నపేట, శ్రీరాంపురం మీదుగా హైదరాబాద్‌కు ఆర్‌టిసి సర్వీసు బుధవారం అధికారులు ప్రారంభించారు. రెడ్డిగూడెం నుండి హైదరాబాద్‌కు మొదటి సర్వీసు ప్రారంభం సందర్భంగా శ్రీరాంపురం ప్రజలు బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, నాదెళ్ల చెన్నకేశవరావు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు, నీటి సంఘం అధ్యక్షులు సాంబశివరావు, భాస్కరరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు డేవిడ్, వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు 'ఐఐహెచ్' వ్యాధిపై సదస్సు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

సెప్టెంబర్ నెల ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ (ఐఐహెచ్) అవగాహన మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడు వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వైద్యులు డాక్టర్ అనుసువా గంగూలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సును ఆఫ్లైన్ విధానంలో జూమ్ సెషన్ ద్వారా నిపుణులతో నిర్వహిస్తున్నామన్నారు. జూమ్ సదస్సులో పాల్గొనేందుకు 4068102633 ఐడీతో పాస్‌వర్డ్ : LVPEI@2025తో వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చును అన్నారు. మరిన్ని వివరాలకు 9989130882, 8099512020 ఫోన్ నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

కెఎల్‌యుకు అంతర్జాతీయ గుర్తింపు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రపంచ ప్రఖ్యాత అమెరికా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, ఎల్సెవియర్ డేటాబేస్‌లు విడుదల చేసిన ప్రపంచ అగ్రశ్రేణి 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో రాష్ట్రంలోని కెఎల్ యూనివర్సిటీ మరోసారి ప్రతిభ చాటింది. ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో 20 మంది కెఎల్ యూనివర్సిటీ అధ్యాపకులు చోటు దక్కించుకోవడం విశేషం. భారతదేశంలోని ప్రముఖ ఉన్నత విద్యా సంస్థలలో ఒకటైన కెఎల్ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, ఎల్సెవియర్ డేటాబేస్‌లు ప్రకటించిన జాబితా ప్రకారం వర్సిటీలోని అధ్యాపక బృందంలో ఇరవై మంది ప్రపంచంలోని టాప్ 2 శాతం శాస్త్రవేత్తలుగా గుర్తింపు పొందారని ప్రకటించడానికి గర్వంగా ఉందని వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అధ్యాపకుల శ్రమ, కృషి, పరిశోధనల పట్ల ఉన్న నిబద్ధత వల్లే ఈ గౌరవం తమ వర్సిటీకి లభించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలతో సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగుతామని తెలిపారు.

బిసి కాలనీలో సమస్యలు తిష్ట

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం జయంతి గ్రామంలోని బీసీ కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. కాలనీలోని మురుగునీటి పారుదల సౌకర్యం సరిగా లేకపోవడంతో డ్రైనేజీల్లో మురుగునీరు పెద్ద ఎత్తున నిలిచిపోతుంది. దీంతో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దోమల దాడితో కాలనీలో ఉన్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. అధ్వాన స్థితిలో కాలువలు ఉండడంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. మురుగునీరు నిల్వలేకుండా డ్రైనేజీల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని కాలనీవాసులు వాపోతున్నారు. కొత్తగా నిర్మాణం చేపట్టిన సిమెంట్ రోడ్లకు రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు గురవుతున్నారు. వీధిలైట్లు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు తమ అవసరాల కోసం రోడ్డుపైకి రావాలంటేనే భయపడుతున్నారు. వెంటనే విద్యుత్తు సౌకర్యంతో పాటు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాలనీల్లో చేతి పంపులు పని చేయకపోవడంతో నీటికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బిసి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

చిట్టినగర్‌లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దసరా మహోత్సవాల సందర్భంగా బుధవారం చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి దేవస్థానానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళాశ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ గాయత్రి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారని తెలిపారు. దేవస్థానం ప్రాంగణంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి.

మాదిపాడు వంతెనకు ముత్యాల రాజు పేరు పెట్టాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ బుధవారం సిఎం చంద్రబాబును అమరావతిలో కలిశారు. నూతనంగా నిర్మితమవుతున్న ముత్యాల మాదిపాడు వంతెనకు ముత్యాల రాజు పేరు పెట్టాలని సూచించారు. అనంతరం వినతి అందజేశారు. దీనిపై స్పందించిన చంద్రబాబు త్వరలోనే ముత్యాల రాజు పేరుతో వంతెనకు పేరు పెడతామని తెలిపారు.

ఇబ్రహీంపట్నంలో లోక్ కళ్యాణ్ మేళా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి పురపాలక సంఘం పరిధిలో ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యాలయంలో మెప్మా పర్యవేక్షణలో లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా చిరు వ్యాపారస్తులు బలంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ శ్రీను పాల్గొన్నారు.

ప్రయాణీకులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా సురక్షితంగా గమ్యస్థానికి చేర్చాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆదేశించారు. జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు విజయవాడ వైపు బయలుదేరిన కొద్దిసేపటికే కీసర టోల్‌గేట్ దాటిన తర్వాత టైర్ వెనుక టైరు పగిలి బస్సు నిలిచిపోయింది. ఆ సమయంలో జగ్గయ్యపేట నుండి అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రమాదాన్ని గమనించి కారు ఆపి ప్రయాణికుల వద్దకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. డ్రైవర్, కండక్టర్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిపో మేనేజర్‌కి ఫోన్ చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వెంటనే ప్రత్యామ్నాయ బస్సు పంపించాలని తెలిపారు.

సాగు పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని గండ్రాయి గ్రామంలో మిరప పంటలలో పురుగులు, తెగుళ్లపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రవి కిషోర్ మిరపలో సమగ్ర సాగు యాజమాన్య పద్ధతులు పాటిస్తే రైతులు తక్కువ ఖర్చుతో అధిక రాబడులను పొందవచ్చని సూచించారు.

ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కృష్ణకుమారి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చల్లపల్లి సర్పంచ్, తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. జల వనరుల శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రైతు శిక్షణ కేంద్రంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్‌గా నియమితులైన కృష్ణ కుమారిని పలువురు ప్రముఖులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, విజయవాడ ఎంపి కేసినేని శివనాథ్ (చిన్ని), కార్పొరేషన్ చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ, ఎండి ఎన్ తిరుమలరావు, జల వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు

యలమంచిలి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : నగర ప్రజలకు నమ్మకమైన ఇంధన సేవలను అందించే దిశగా బుధవారం పటమట సెంటర్‌లో యలమంచిలి ఫిల్లింగ్ స్టేషన్ ఘనంగా ప్రారంభమైంది. సంస్థ అధినేత యలమంచిలి రాజీవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి తొలి విక్రయం జరిపి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ యలమంచిలి ఫిల్లింగ్ స్టేషన్ నమ్మకానికి భరోసాగా నిలుస్తుందని, ఉత్తమ నాణ్యతతో కూడిన సేవలే తమ లక్ష్యమని అన్నారు. కొలత, నాణ్యత విషయంలో రాజీ పడకుండా వినియోగ దారులకు పెట్రోల్, డీజిల్ విక్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి బసవేశ్వరరావు, కౌశిక్, తిలక్, సుంకర రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజీవ్ యూత్ కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో దళితులపై పెరిగిన దాడులు

బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్

విజయవాడ : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు నిరసిస్తూ విజయవాడ ధర్నా చౌక్‌లో బుధవారం దళిత రణభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, కాన్షీ రామ్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, చంద్రబాబు లోకేష్ యువగళంలో దళితులకు అండగా ఉంటామని మాట ఇచ్చి తప్పారన్నారు. అధికారం రాకముందు పవన్ కళ్యాణ్ సుగాలి ప్రీతికి న్యాయం చేస్తానని చెప్పి అధికారం చేతికి వచ్చిన తర్వాత దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని చింపిన వ్యక్తిని ఎందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ అతర్ సింగ్ రావు, బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య, రాష్ట్ర కోఆర్డినేటర్లు బాలయ్య, వందనం కుమార్ పాల్గొన్నారు.

పోలవరం - ఏలూరు కాల్వ అనుసంధానానికి నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం : పోలవరం కుడికాలువను ఏలూరు కాలువతో అనుసంధానానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో యార్లగడ్డ మాట్లాడుతూ పోలవరం కుడి కాలువ నీరు ప్రకాశం బ్యారేజీ వరకు వెళ్లి తిరిగి ఏలూరు కాలువ ద్వారా బాపులపాడు మండలానికి రావడానికి సుమారు 50 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని, ఈ రెండు కాలువలను బాపులపాడు మండలంలోని అంపాపురం వద్ద అనుసంధానం చేస్తే కాలువ చివరి గ్రామాలకు సాగునీటి కొరత తీరుతుందన్నారు. ఈ అనుసంధానానికి గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.15.60 కోట్ల నిధులు మంజూరు చేసినా వివిధ కారణాలతో పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ పనులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. గత సంవత్సరం వరదల కారణంగా బుడమేరుకు 39 చోట్ల గండ్లు పడితే వాటిని పూడ్చేందుకు రూ.9 కోట్లు మంజూరు చేసిన సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

యుటిఎఫ్ రణభేరికి మద్దతు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎపీలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు 12వ పిఆర్సి ప్రకటించి, మధ్యంతర భృతి చెల్లించాలని, నాలుగు పెండింగ్ డిఏలు విడుదల చేయాలని, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) చేపట్టిన రణభేరికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.ఏ .శాస్త్రి, కె.సత్తిరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.

బుద్ధ ప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : గ్రంథాలయాలపై అసెంబ్లీలో చర్చ శుభ పరిణామం అని ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు బిరం వెంకటరమణ అన్నారు. అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్‌ను బుధవారం సంఘ నాయకులు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో గ్రంథాలయాల గురించి, ఉద్యోగుల సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఐవివి రామారావు, టి కృష్ణకుమారి, పాల్గొన్నారు.

సిపిఎం సీనియర్ నాయకులు నాగిరెడ్డి మృతి

నేతల నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : 63 డివిజన్ రాజీవ్‌నగర్‌కు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు వనిపెంట నాగిరెడ్డి (91) అనారోగ్యంతో బుధవారం స్వగృహంలో మరణించారు. 1980లో కృష్ణలంక భ్రమరాంబపురం నుండి ఇళ్లు తొలగించి రాజీవ్‌నగర్ ప్రాంతంలో పునరావాసం కింద ఇళ్లు ఇచ్చినప్పటి నుండి ఈ ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాడారు. ఈ ప్రాంతానికి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పేరు నామకరణం చేయడంలో ముఖ్యులుగా ఉన్నారు. సుందరయ్య నగర్ ప్రాంత నివాసులకు నామమాత్రం ధరతో ఇళ్లకు పట్టాలు ఇప్పించే వాటిలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ముఠా కార్మికునిగా పనిచేస్తూ వారిని ఏకం చేసి సంఘాన్ని విస్తరింపజేయడంతో ముఖ్యమైన పాత్ర నిర్వహించారు. కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు సలిపారు. 1980 నుండి చనిపోయే వరకు సిపిఎం స్థానిక నాయకుడిగా కొనసాగుతూ వచ్చారు. అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ప్రజా సమస్యలపై తన వంతు కృషి చేశారు. ఆయన అంత్యక్రియలు సాయంత్రం జరిగాయి.

నాగిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు సిహెచ్.బాబురావు, బి.రమణారావు, కె.దుర్గారావు తదితరులు

నాగిరెడ్డికి సిపిఎం నేతల నివాళి

సిపిఎం సీనియర్ నాయకులు పి.నాగిరెడ్డి భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణారావు, సిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. నాగిరెడ్డి భౌతికకాయంపై పార్టీ పతాకాన్ని కప్పారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇంకా నగర కమిటీ సభ్యులు యు.శివలింగేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాస్, పి.వెంకట్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి బొంగు రాంబాబు, నాయకులు పి.సాంబిరెడ్డి, పి.జగన్, ఎమ్.డి.మునాఫ్ పటేల్, రామాంజనేయులు, డి.విష్ణువర్ధన్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ నాగిరెడ్డి మృతికి పార్టీకి తీరనిలోటని అన్నారు.

'ఠాగూర్'లో విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్‌పేటలోని ఠాగూర్ గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. దసరా సెలవులు నేపథ్యంలో చేపట్టిన ఈ శిక్షణలో వివిఆర్ఎం స్కూల్ ఆరో తరగతి విద్యార్థి పి.సత్యవతి యోగాసనాలు వేసి అందరినీ అబ్బురపరిచింది. ప్రతిరోజూ గ్రంథాలయంలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు జానపద నృత్యం, పాటల్లో దామోదర గణపతి, చిత్రలేఖనం, క్యారమ్స్‌లో హంస అవార్డు గ్రహీత రవి శర్మ, చదరంగంలో ఖాసీం శిక్షణ ఇస్తున్నారు. ఈనెల 28న చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-తాడిగడప : తాడిగడప మున్సిపాలిటీ పోరంకి చెక్కవారి మేడ రోడ్డుకు, డ్రైనేజీ నిర్మాణానికి పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పన కృషి చేస్తానని తెలిపారు. ప్రజలందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : పెదపారుపూడి మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని మండల పరిషత్ అధ్యక్షులు గోగం సురేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, తాగునీటి సమస్య లేకుండా చూడాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీడీఓ జె విమాదేవి మాట్లాడుతూ విద్య, వైద్యం సక్రమంగా గ్రామీణ ప్రాంతాలలోని చిన్నారులకు అందిస్తే సమాజం అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. సమావేశంలో వైస్ ఎంపిపిలు రజిని, పద్మ, డిప్యూటీ ఎంపిడిఓ వంగా వంశీ, పంచాయతీరాజ్ ఎఇ డి.రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన గుడివాడ రూరల్ మండలం చిన ఎరుకపాడు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గుడివాడ రూరల్ పోలీసులు కథనం ప్రకారం.. చిన ఎరుకపాడు గ్రామానికి చెందిన కనక దుర్గయ్య తన ఇంటిలో కరెంట్ పోయిందని ఈ నెల 23న గంగాధరపురానికి చెందిన ఎలక్ట్రీషియన్ మేకతోటి రవి (39)ని తన ఇంటికి తీసుకెళ్లారు. ఎలక్ట్రీషియన్ కరెంట్ స్తంభం ఎక్కి చెక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. అపస్మారక స్థితిలో ఉన్న రవిని వెంటనే గుడివాడలోని ఈవీఆర్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మత్స్యకారుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమనిఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ షేక్ ఖళీఫతుల్లా భాష తెలిపారు. మచిలీపట్నం గిలకలదిండి సైక్లోన్ భవనంలో ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోర్ట్ వర్కర్స్‌కు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖళీఫతుల్లా భాష హాజరై మాట్లాడుతూ.. డీజిల్, వలలు, లైఫ్ జాకెట్స్ వంటి వాటిపై సబ్సిడీలు అందడంలేదని మత్స్యకారులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. డీజిల్ మీద సబ్సిడీ అందకపోవడం కేవలం దళారుల వల్లే జరుగుతోందని, ఈ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందాల్సిన ఫలాలు మత్స్యకారులకు చేరవయ్యేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు స్టేట్ డైరెక్టర్ పిన్ని సాంబశివరావు, గిలకలదిండి పోర్ట్ ఇంచార్జ్ నడకుదుటి సురేష్ కుమార్, డివిజన్ ఇంచార్జ్ వాడపల్లి రమేష్, బలగం సుబ్రహ్మణ్వరావు, మోకా నరసింహస్వామి పాల్గొన్నారు.

మహిళపై దాడికి ఐద్వా ఖండన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : మహిళపై కత్తితో వ్యక్తి దాడికి పాల్పడిన ఘటనను ఐద్వా పశ్చిమ శాఖ తీవ్రంగా ఖండించింది. భవానీపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులో నివసించే లక్ష్మీదేవిపై మంగళవారం రాత్రి జరిగిన దాడి సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఐద్వా పశ్చిమ నగర శాఖ గౌరవాధ్యక్షురాలు గాదే ఆదిలక్ష్మి తెలిపారు. భర్తతో విడిపోయి ఒంటరిగా ఉంటూ ఇళ్లల్లో పనులు చేసుకుంటూ జీవించే ఆమెపై అదే ప్రాంతానికి చెందిన అప్పారావు అనే యువకుడు కత్తితో దాడికి పాల్పడటాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు, మద్యానికి బానిసైన యువత చెడు మార్గాలను పడుతూ మహిళలపై అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవికి ఐద్వా తరపున అండగా ఉంటామని స్పష్టం చేశారు.

మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రతి రోజు తమ తమ ఇళ్లల్లోని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విఎంసి ఆధ్వర్యంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు స్వచ్ఛోత్సవ- స్వచ్ఛతహి సేవలో భాగంగా బుధవారం పరిధిలోని కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రపరుస్తూ ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో ప్రతిరోజు మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనిస్పెక్టర్ జానికిరామ్, శానిటరీ సెక్రటరీ, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐడిబిఐ బ్యాంక్ రిటైల్ లోన్ ఉత్సవ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పండగ సీజన్‌ను ఘనంగా నిర్వహించుకునేందుకు ఐడిబిఐ బ్యాంక్ ఈ నెల 22 నుంచి అక్టోబరు 4 వరకు ప్రత్యేక 'రిటైల్ లోన్ ఉత్సవ్'ను ప్రారంభించిందని సంస్థ ఇంచార్జి ఆర్.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 'బ్యాంక్ ఐసా దోస్త్ జైసా' అనే బ్యాంక్ బ్రాండ్ తత్వాన్ని విస్తరిస్తూ ఈ ప్రయత్నం ద్వారా హౌసింగ్ లోన్, ఆటో లోన్, ఎడ్యుకేషన్ లోన్, ఆస్తిపై రుణం, వ్యక్తిగత రుణంతో సహా విస్తృత శ్రేణి రిటైల్ రుణాలలో ప్రత్యేకమైన ఆఫర్‌లతో కస్టమర్ కేంద్రీకృత విధానాన్ని బ్యాంక్ హైలైట్ చేస్తుందన్నారు. వివరాలకు సమీపంలోని బ్యాంక్ శాఖను సంప్రదించవచ్చని తెలిపారు.

కొనసాగుతున్న 'విజయ నర్తనం' ఉత్సవాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం ప్రాంతంలో ఏర్పాటు చేసిన విజయనగరం దసరా ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. విజయవాడ ఉత్సవం పేరుతో జరుగుతున్న దసరా ఉత్సవాల స్ఫూర్తితో కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పవిత్ర సంగమం వద్ద విజయ నర్తనం కొండపల్లి పేరుతో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తెలిపారు. బుధవారం సంగమంలో అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

మెప్మా ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు

పవిత్ర సంగమం వద్ద కొండపల్లి బొమ్మలు, మెప్మా ఆధ్వర్యంలో వివిధ రకాల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేశారు. చిన్నారులకు ప్రత్యేకంగా ఆటవిడుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సందర్శకులను అలరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మూడో రోజు సాంస్కృతిక కార్యక్రమాలలో సిహెచ్ హవిషా బృందం ఫ్యూజన్, రింగ్ డాన్స్, సంప్రదాయ నృత్యం, తన్మయి నృత్య బృందం వెంకటేశ్వర కళ్యాణం సినీ క్లాసికల్ పాటలు, పావని బృందంచే జానపద నృత్యం, హంస అవార్డు గ్రహీత తెలుగురత్న సిల్వెస్టర్ మిమిక్రీ, వెంట్రిలాక్యూజం జరిగాయి. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ మోస్మి గనియ, కమిషనర్ రమ్య కీర్తన,కౌన్సిలర్లు ధరణి కోట విజయలక్ష్మి, అమ్మాజీ మైలా మహాలక్ష్మి గోపాల్ రావు చనుమోలు నారాయణరావు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : వన్‌టౌన్‌లోని 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు ప్రాంతంలో దసరా సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. గొల్లపాలెం గట్టు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు, స్థానిక యువతీ, యువకులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి, భరతనాట్యం, జానపద, వెస్ట్రన్ నృత్యాలతో పాటు మహిళల కోలాటం ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా మాకినేని బసవన్నయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోని రాణించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్పొరేటర్ బోయి సత్యబాబు.. మానవత్వాన్ని తెలుపుతూ ఆయన ఆలపించిన పాట అందరిని ఆలోచింపజేసింది. అనంతరం పాల్గొన్న కళాకారులకు బాలోత్సవం జాషువా వేదిక బాధ్యుల గుండు నారాయణ, ఐజాక్, నిర్వహణ కమిటీ అధ్యక్షులు గుజారి అప్పారావు, కార్యదర్శి పిల్లా నటరాజు, ఓ మురళి, కార్పొరేటర్ సత్యబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు.

నేడు లోక కళ్యాణ మేళా

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అజిత్ సింగ్‌నగర్, రామకృష్ణాపురం గుజ్జల సరళాదేవి ఫంక్షన్ హాల్‌లో ప్రధానమంత్రి స్వానిధి 2.0 పథకం క్రింద వీధి విక్రయదారుల సంక్షేమార్థం ""లోక కల్యాణమేళ" నిర్వహించబడుతుందని నగరక మిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.... విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించబడుచున్న ఈ అవగాహన సదస్సును వీధి విక్రయదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నందిగామ పిఎస్‌లో దుర్గాదేవి పూజలు

ప్రజాశక్తి-నందిగామ : దసరా మహోత్సవాలను పురస్కరించుకుని నందిగామ పట్టణ పోలీసు స్టేషన్‌లో దసరా శరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. సిఐ వైవిఎల్ నాయుడు ఆధ్వర్యంలో స్టేషన్‌లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి చిత్రపటానికి, ఆయుధాలకు పూజలు నిర్వహించారు.



ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.